
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
ఆదివారం 27-10-2024
పేజీలు : 16

## కాంగ్రెస్ నాయకుడు నర్సిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

బోంరాస్ పేట్ మండలం రేగడి మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి మృతి చెందడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేగడి మైలారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



2

## ఎర్రజెండా వైపు
# ప్రపంచం చూపు






**సంగారెడ్డి, అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** "ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శిబిరాలు దెబ్బతిన్నాయి. అమెరికా, డాలర్ ఆధిపత్యం కొనసాగింది. గాజాలో నరమేధం, లిబనాన్, ఉక్రేయిన్ యుద్ధం వంటి పరిణామాలు అమెరికా కనుసైగల్లో జరుగుతున్నవే. ఇలాంటి పరిస్థితుల్లో సామ్రాజ్యవాద శక్తులకు అనుకూల, కమ్యూనిస్టులకు ప్రతికూల వాతావరణముందు జరిగిన చర్చకు కాలం చెల్లింది. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్యం తగ్గుముఖం పడుతోంది. అమెరికా, డాలర్ ఆధిపత్యానికి కళ్లెం వేస్తూ రష్యాలోని కజానాలో జరిగిన 'బ్రిక్స్ప్లస్' శిఖరాగ్ర సమావేశం పలు కీలక ప్రకటనలు చేసింది. అమెరికా పెడుతున్న ఆంక్షలకు జంకేదిలేదంటూ తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు అంతర్జాతీయ కరెన్సీగా చెలామణిలో ఉన్న డాలర్‌ను ఇక నుంచి గౌరవించబోమంటూ నిర్ణయించారు. అమెరికా ఆంక్షల

మిగతా 2లో

- కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ లేదు
- మనువాదాది పరమ చాదస్తపు తిరోగమన విధానం
- మతోన్మాద కుతంత్రం బీజేపీ విధానం
- కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత
- తెలంగాణ సమరశీల పోరాటాల గడ్డ
- రాబోయేది ప్రజా పోరాటాల కాలం
- మహాసభల సందర్భంగా ఎర్రజెండాను ఊరూరా తీసుకెళ్తం
- వచ్చే జనవరిలో సంగారెడ్డి సీపీఐఎం రాష్ట్ర మహాసభలు
95 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు
- సభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఎస్.వీరయ్య

## అభివృద్ధి పనులకు
# ప్రతిపాదనలు సిద్ధం చేయండి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు.

మెదక్ (ప్రజాజ్యోతి )

2

## 30న సంగారెడ్డికి
# బీసీ కమిషన్ బృందం రాక

**కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి**



**సంగారెడ్డి , అక్టోబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు

మిగతా 2లో

# ఎర్రజెండా వైపు ప్రపంచం చూపు

మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో రష్యా ఒంటరి కాదంటూ బ్రిక్స్‌ప్లస్ ప్రకటించింది. మరో పక్క ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎగుమతుల్లో అగ్రగామిగా ఉన్న చైనా సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రపంచ మంతా చర్చించుకుంటుంది, ఆ దేశాన్ని పాలిస్తున్న ఎర్రజెండా వైపు ప్రపంచ మంతా ఆలోచిస్తుంది" అని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆహ్వాన సంఘం సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడారు. చైనా ఎలక్ట్రికల్ కార్లు ప్రపంచాన్ని ఆకర్షింస్తున్నాయని, చైనా ఉత్పత్తులపై అమెరికా ఆంక్షలు విధిస్తున్నా చైనా వస్తువులు చౌకగా లభించే అవకాశాలే అధికంగా ఉన్నాయన్నారు. అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకుపోతున్న చైనాతో పాటు ఇటీవల ఫ్రాన్స్, శ్రీలంక ఎన్నికల్లో ఎర్రజెండా పార్టీలు విజయాలు సాధిస్తున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు శిబిరాలు మరింత బలపడే అవకాశాలున్నాయన్నారు. భారత దేశంలో కూడా కమ్యూనిస్టులకు భవిష్యత్ ఉందా అనే తిరోగమన చర్చ కాకుండా కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ లేదని స్పష్టం చేశారు. ప్రజల బతుకులు మారడానికి... జనం సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చూపుతున్న విధానాలు ప్రత్యామ్నాయం తప్ప ఓట్లు, సీట్ల బలాబలాలు కాదని ఆయన పేర్కొన్నారు. దేశంలో బీజేపీ పాలన ఇలానే సాగితే ఇండియా ఇలాగ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. హిందుత్వ స్థాపనే బీజేపీ లక్ష్యమన్నారు. హిందుత్వమంటే ఏకశిలా ఖండమేమీ కాదు, వేల సంఖ్యలో కులాలుగా విభజించబడి ఉందన్నారు. హిందూ రాజ్యమంటే మనుధర్మ రాజ్యమేనన్నారు. రాజ్యాంగంలో రాసుకున్న సమాన హక్కులు, సమతాబావం, ఆర్థిక, సామాజిక సమావనత్వమనేవి మనుధర్మ రాజ్యాంగంలో ఉండవన్నారు. మనువాదాన్ని పరమ చాదస్తపు తిరోగమన విధానాలు, మతోన్మాద కుతంత్రాలు బీజేపీ విధానమని తమ్మినేని పేర్కొన్నారు. తిరుగేలేదని విర్రవీగిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు తలకిందులు చేశాయన్నారు. విద్య, భూమి, ఉపాధి, సామాజిక న్యాయం, స్వయం పోషణ అందరికీ దక్కాలన్నదే కమ్యూనిస్టుల ప్రత్యామ్నాయ విధానమన్నారు. కేసీఆర్ పట్ల ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు ఆ పార్టీ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. ఏడాది పాలనలో రేవంత్‌రెడ్డి ఉచిత బస్సు తప్ప వేటినీ అమలు చేయలేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. విదేశీ పెట్టుబడిదారులకు మూసీ భూములు, ఫార్మా భూముల్ని కట్టబెట్టేందుకు మూసీ సుందరీకరణ జపం చేస్తున్నారన్నారు. ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల కోసం పనిచేస్తున్న వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలు రాబోయే కాలంలో ఐక్య పోరాటాల్ని నిర్వహించేలా మహాసభల్లో చర్చిస్తామన్నారు. ఊరూరా ఎర్రజెండాను తీసుకెళ్తామన్నారు.

తెలంగాణ పోరాటాల పోరు గడ్డ:ఎస్.వీరయ్య, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

దోపిడి శక్తుల మెడలు వంచి సమరశీల పోరాటాలు నడిపిన పోరు గడ్డ తెలంగాణలో రాబోయే కాలమంతా పోరాటాల కాలమేనని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజల్లో ఎండగడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు సంగారెడ్డిలో జరిగే సీపీఐఎం మహాసభలు దోహదంచేయనున్నాయన్నారు. ప్రపంచీకరణ భ్రమలు మంచు కొండలా కరిగిపోవడంతో సామ్రాజ్యవాద దేశాలు ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో అతలాకుతలమవుతున్నాయన్నారు. సోషలిస్టు వ్యవస్థ ప్రాథమిక దశలోనే చైనాలో ఎంతో అభివృద్ధిని సాధిస్తుందంటే సంపూర్ణ సోషలిస్టు వ్యవస్థ నెలకొంటే ఇంకెంత అద్భుత ప్రగతిని సాధిస్తుందో చూడాలనే తపన పెరుగుతోందన్నారు. ప్రపంచ యువతంతా చైనా వైపు చూస్తుందన్నారు. ఎర్రజెండా రాజ్యమైన చైనా ఎలా ఎదుగుందని ప్రపంచ ప్రజలంతా ఆలోచిస్తున్నారన్నారు. అదే స్ఫూర్తి దేశంలోనూ కనిపిస్తుందన్నారు. బీజేపీ మతోన్మాద పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలోని పాలకుల తీరు అంతే ఉదన్నారు.

ఇంటింటికీ ఎర్రజెండా: చుక్క రాములు, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు

సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభల్ని పురస్కరించుకుని ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ తీసుకెళ్తామన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించిందన్నారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో పనిచేస్తున్న సీపీఐఎం రాజకీయ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహాకరించాలని కోరారు. పటాన్‌చెరు ఏరియా కమిటీతో మొదలైన సీపీఐఎం ఉద్యమ ప్రస్తానం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తరించందన్నారు. రాబోయే కాలంలో మరిన్న సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జే.మల్లిఖార్జున్, జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, ఎ.మల్లేశం, మూడు జిల్లాల కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, బి.రామచంద్రం, అతిమేల మాణిక్యం, ఎం.నర్సింహులు, గోపాల స్వామి, శిశిధర్, ఎల్లయ్య, చంద్రారెడ్డి, నర్సమ్మ, మల్లేశం, బవసరాజు, లతిల పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు నర్సిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**కోడంగల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గముబోంరాస్ పేట్ మండలం రేగడి మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి మృతి చెందడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేగడి మైలారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నర్సిరెడ్డి భార్యతో మాట్లాడి ఓదార్చారు, మీ కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, నరసింహులు, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి



మెదక్ (ప్రజాజ్యోతి ) మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు .మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో కుక్కల,కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధి ఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్ ,, హెూటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు,మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణం లో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఇరిగేషన్ ,దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### 30న సంగారెడ్డికి

# బీసీ కమిషన్ బృందం రాక

మొదటిపేజీ తరువాయి


వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 30 న సంగారెడ్డి కి విచ్చేయనుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ ఉమ్మడి ( సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట ) జిల్లాలకు బంధించి ఈ నెల 30 న సంగారెడ్డి లోని ఐసీసీ కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.



## మాల మహానాడు పరిగి నియోజకవర్గ స్థాయి కమిటీ ఏర్పాటు

**పరిగి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ మాల మహానాడు జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో శనివారం పరిగి నియోజకవర్గ స్థాయి కమిటీ టౌన్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పరిగి డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా గడిసింగాపూర్ నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కే శివశంకర్. ఉపాధ్యక్షుడిగా ఎన్ లక్ష్మణ్, అధికారి ప్రతినిధి , జాఫర్పల్లి యాదయ్య, కోశాధికారిగా సి అంజయ్య, ప్రధాన సలహాదారులు ఎం కృష్ణయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ సాయికుమార్, ఉపాధ్యక్షులు యాదయ్య దోమ, సలహాదారులు ఉప్పరి కృష్ణయ్య, టి వెంకటయ్య కులకచ్చర్ల, పరిగి పట్టణ అధ్యక్షులుగా బేగారి చందు, ఉపాధ్యక్షులుగా బేగారి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కంకంటి నందు, సలహాదారులుగా బేగారి పవన్ కుమార్, బి అనిల్ కుమార్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, బి రాజు, కోశాధికారి రత్నం, అధికార ప్రతినిధి ఆర్ రాములు, సలహాదారులు ప్రేమ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్ శ్రీనివాస్, మాల మహానాడు సీనియర్ నాయకులు వెంకట్, కే అనంతరాములు, దారు మండల్ నాయకులు అంజయ్య, తాండూర్ టౌన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ



**యాలాల అక్టోబర్ 26 ప్రజా జ్యోతి** యాలాల్ మండలంలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన మంతటి బసప్ప తల్లి అనంతమ్మ పార్థివ దేహానికి మాజీ మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం రావు,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పలువురు నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మంతటి అనంతమ్మ శనివారం తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు.తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ పై అభిప్రాయ సేకరణ

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో పార్టీల నుండి, ప్రజల నుండి సలహాలు, అభ్యర్థనలు స్వీకరించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుండి నవంబర్ 13 వరకు ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో సూచనలు ,అభిప్రాయాలు సమర్పించాలన్నారు. అదేవిధంగా నవంబర్ 7వ తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో బి.సి. కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి,, బి.సి వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని తెలిపారు. ఆయా కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి వ్యక్తులు, నమోదిత నమోదుకాని అసోసియేషన్లనుండి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్ తోపాటు సాక్ష్యాలను, అభ్యర్థనలను, సలహాలను సభ్యుల ముందు హాజరై తెలియపరచాలని సూచించారు. నోటిఫికేషన్ కు సంబంధించిన పూర్తి సమాచారం కు https://www.telangana.gov.inఅనే వెబ్ సైట్ లో చూడాలన్నారు.

# బీఎస్పీని వీడి బీఆర్ఎస్‌లో కేటీఆర్ సమక్షంలో చేరిన నర్మద కిష్టప్ప





**కొడంగల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా పనిచేసిన నర్మద కిష్టప్ప శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఎస్పీ పార్టీలో పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం హైదరా బాద్ లోని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడవడానికి నిర్ణయిం చుకున్నామని నర్మద కిష్టప్ప అన్నారు. అనంతరం కొడంగల్ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డి కి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**బొంరాస్ పేట్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి:** బొంరాస్ పేట్ మండల పరిధి లోని రేగడి మైలారం గ్రామా నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత నర్సిరెడ్డి ఈనెల 22వ తేదీన మరణించడం జరిగింది. శనివారం రోజు కొడంగల్ నియోజకవర్గానికి వచ్చిన రేవంత్ రెడ్డి నర్సిరెడ్డి కుటుంబికులను పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి తో పాటు కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగ్గప్ప, పి ఎ సి ఎస్ చైర్మన్ జయ కృష్ణ, బొంరాస్ పేట్ మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, రాజేష్ రెడ్డి, వెంకట రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

**దోమ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం కేసిలమ్మ తండా ఎంపిపిఎస్ స్కూల్లో ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చందు ముదిరాజ్ మాట్లాడుతూ...12 సంవత్సరాలుగా ఇదే స్కూల్లో సంధ్యారాణి టీచర్,స్వాతి టీచర్ పనిచేస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ విద్యార్థుల ను గురుకుల,రెసిడెన్షియల్ స్కూల్ లలో అడ్మిషన్స్ మరియు ఉద్యోగాల రీత్యా ఆర్మీ,కానిస్టేబుల్స్ మరియు ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత వీరిద్దరికీ చెందుతుందని కొనియాడారు.అనంతరం వీరిని శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లోదోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్, స్కూల్ హెచ్ యం నౌసిన్ ఉపాధ్యాయురాలు ఇందిరా మరియు మాజీ సర్పంచ్ హరి చందర్,రెడ్యా, ఖదీర్,రవి,దేవి,కవిత,చందర్, గోవింద,హన్మానాయక్,మరియు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

### రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**కొడంగల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతంగానికి హామీ ఇచ్చిన విధంగా రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో ఎప్పుడు చేస్తారో చెప్పాలని రైతు భరోసా ఇప్పటికి రైతులకు ఇవ్వలేదని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ అన్నారు, కోడంగల్ లోని శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సన్న రకం వడ్లతోపాటు దొడ్డు రకానికి కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి అన్నారు. రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానకాలం రైతు భరోసా ఇవ్వమని చెప్పడంతో రైతుల్లో ఆందోళన విపరీతంగా పెరిగింది అన్నారు,

ఆలస్యమైన రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం చెప్పడంతో రైతులు తీసుకువచ్చి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనతో ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు రైతుల పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మనం చేసే పనిని ఏకాగ్రతతో పూర్తి చేయాలి





## - యోగాతో మంచి ఆరోగ్యం పొందవచ్చు
## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు

**నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి అక్టోబర్ 26:**
మనం చేసే పనిని ఏకాగ్రతతో పూర్తి చేయాలని మన దినచర్యను పద్ధతి ప్రకారం నిర్వహించి మానసిక ప్రశాంతత పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు మాట్లాడుతూ మన ఆర్థిక స్తోమతను బట్టి నడుచుకోవాలని ఎదుటివారితో పోటీ పడినట్లయితే ఆర్థిక సమస్యలు ఉత్పన్నం అయి మానసికంగా కృంగదీస్తుందన్నారు. ఆహారపు అలవాట్లలో మిత ఆహారం తీసుకోవాలని మనం ప్రతిరోజు మానసిక ప్రశాంతత కొరకు ఉదయం ఒక గంటపాటు యోగ ఆసనాలు ప్రతినిత్యం చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండగలుగుతామని మానసిక సమస్యలు రావని అన్నారు.

నేటి సమాజంలో పుట్టిన రెండు సంవత్సరాల పిల్లవాడు అన్నం తినాలంటే ఫోన్ చూస్తూ అన్నం తినేటట్లు వారి తల్లిదండ్రులు చేస్తున్నారని పెద్దవారు కూడా సెల్ఫోన్ల లోని మంచి విషయాలను గ్రహించి అవసరం లేని వాటిని వదిలేయాలని, సెల్ఫోన్ ఎక్కువగా చూడడం వల్ల మనిషిపై దుష్ప్రభావం పడుతుందని అన్నారు. అనంతరం జడ్జి సబిత మాట్లాడుతూ మనము కుటుంబంలో ఎక్కువ సమయం కేటాయించి సంతోషంగా గడపాలి పనిచేసే కార్యాలయాలలో తమ విధి నిర్వహణను సక్రమంగా నిర్వహిస్తే ఎలాంటి మానసిక సమస్యలు దరికి రావని,ఆర్థిక స్తోమతను బట్టి మనం నడుచుకోవాలన్నారు . న్యాయశాఖ,ఉద్యోగులు, న్యాయవాదులు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.







## వృద్ధురాలిపై దాడి..
## 3 తులాల బంగారు తాడు చోరీ

**కల్వకుర్తి అక్టోబర్26 (ప్రజా జ్యోతి):**
65సంవత్సరాల వృద్ధురాలి పై దాడి చేసి మెడలో ఉన్న 3 తులాల బంగారు తాడును దోపిడీ చేశారు. వివరాల్లోకి వెళితే కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన తిరుపతమ్మ (65) జ్యూస్ మిక్స్ వ్యాపారం చేస్తూ గత 3 ఏళ్ళుగా జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానేశనివారం ఉదయం 9 గంటలకు పనులు ముగించిసేదతీరే సమయానికి ఇద్దరు దొంగలు కరెంట్ అధికారులమంటూ వృద్ధురాలితో మాట కలిపారు.దాదాపు అరగంట సేపు ముచ్చటించి ఒక్కసారిగాతిరుపతమ్మ ముఖం పై దాడి చేసి కత్తితో మెడపైపెట్టి బెదిరించి మెడ మీద ఉన్న 3 తులాల బంగారుతాడును తస్కరించారు. చెవి కమ్మలు లాక్కునేప్రయత్నంలో బాధితురాలు కేకలు వేయడంతో ఆఇద్దరు దొంగలుపరారయ్యారు.దాడికి ముందు 25నిమిషాలపైన రెక్కీ నిర్వహించి ఎవరు లేని క్రమంలో ఈఅఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ తతంగం చుట్టుపక్కల గల 4 సీసీ కెమెరాల్లో నిక్షిప్తమై ఉంది. సంఘటన జరిగిన కాసేపట్లోనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బస్టాండ్ పరిసరాలు, చౌరస్తాలను అలర్ట్ చేశారు. తస్కరులను పట్టుకునే క్రమంలో పోలీసులు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. బస్టాండ్ కూతవేటు దూరంలో ఉండటంతో దుండగులు బస్ ఎక్కి వెళ్లిపోయుంటరనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానితులు ఎవరైనా చుట్టుపక్కల కనిపిస్తే సమాచారమివ్వాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడటం, పరిచయాలు చేసుకోవడం ఇలాంటి ఘటనలకు దారి తీస్తుందని సీఐ నాగార్జున అన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ మాధవ రెడ్డి అన్నారు.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు సహాయం అందించిన రాముడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 26:**
అలంపూర్ నియోజకవర్గం వడేపల్లి మండలం శాంతినగర్ లో నూతనంగా నిర్మాణం చేయబోతున్న శ్రీ అయ్యప్పస్వామి గుడి నిర్మాణం కొరకు శనివారం రోజున సంకాపురం గ్రామంలో రాముడు నివాసంలో ఐజ మండల మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకపురం రాముడు 50 వేల రూపాయల విరాళం అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందచేశారు.రాముడు మాట్లాడుతూ,గుడి నిర్మాణం అనేది చాలా గొప్ప సంకల్పం అని,ఆలయాలు నిర్మించడం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెరిగి మనసుకు ప్రశాంతత సేవా భావం పెరుగుతాయని రాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఉమా మహేష్ యాదవ్,భాస్కర్ రావ్,మధు స్వామి,వీరేశ్ గౌడ్,గజేంద్ర,శివ,తరుణ్ అయ్యప్పస్వామి భక్త బృందం పాల్గొన్నారు.



## అందరి నోట ఆలయాల అభివృద్ధి మాటే

**అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 26:** జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు అలంపూర్ పట్టణంలో వెలిశాయి. పురాతన ఆలయాలు కావడంతో భక్తుల సంఖ్య యాత్రికుల సంఖ్య ప్రతియేటా పెరుగుతూనే ఉంది. ఆలయాల ఆదాయం కూడా పెరుగుతుంది. ఈనెల 25వ తేదీ పార్కింగ్, క్యాంటీన్, కొబ్బరికాయలు, పూజా సామాగ్రి వంటి అంశాలపై వేలంపాట నిర్వహించగా మూడు కోట్ల 35 లక్షల 81 వేల రూపాయల ఆదాయం సమకూరడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు ఆలయాలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించి పోయారు. అందరి నోటా అభివృద్ధి మాటే కానీ ఏమి అభివృద్ధి చేస్తారన్న విషయం తెలియడం లేదు. ఆలయాల అభివృద్ధి జరగాలంటే ఏమి చేయాలి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి అనుకుంటే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రభుత్వం నుండి స్పష్టత రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా పిలవబడుతున్న ఆలయాల అభివృద్ధి పై దేవదాయ శాఖ తరపున స్పష్టమైన ప్రకటన చేసి ఉంటే ప్రజలు హర్షించే వారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ అలంపూర్ ఆలయాల అభివృద్ధి కోసం వందకోట్లు కేటాయిస్తామని 100 రూపాయలు ఇవ్వలేదనే విమర్శలు ఉన్నాయి. అలానే అవుతుందా వేచి చూడాలి. ఈ విషయంపై ఆలయ ఈవో పురేందర్ కుమార్ ను అడుగగా... ఇక్కడ ఆలయాల అభివృద్ధి కోసం ఏమి చేయాలి,ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రభుత్వం తరఫున మమ్మల్ని ఎవరు అడగలేదని అన్నారు. సమాచారం ఇవ్వమని అడిగితే పంపుతామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం
### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్)ప్రజా జ్యోతి అక్టోబర్ 26:**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని బిజినపల్లి మండల పరిధిలోగల గౌరవం తండాకు చెందిన ఇస్లావత్ హీర్య కు ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గుండె ఆపరేషన్ నిమిత్తం 3 లక్షల ఎల్ఓసిని శనివారం ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు ప్రభుత్వం అబదిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి,ఎంతో సహకరిస్తున్నది ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్,గోపాల్ నాయక్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సదానందం గౌడ్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ):**
గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి జూనియర్ కళాశాల లెక్చరర్, తెలంగాణ జేఏసీ కన్వీనర్ అయిల్ సదానందం గౌడ్ ను బిజెపి నాయకులు సన్మానించారు. శనివారం నాడు బిజెపి నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి సదానందం గౌడ్ ను శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గెస్ట్ లెక్చరర్ ల సమస్యల పట్ల సదానందం ధైర్యంగా పోరాటం చేయాలని తాము తప్పకుండా వెన్నంటి మద్దతిస్తామని బిజెపి నాయకుల పేర్కొన్నారు. కార్యక్రమంలోబిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో రాజకీయ జోక్యం తగదు

**పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలం మంజూరు చేయాలి**

**బీఎస్పీ గద్వాల ఇన్చార్జి బండారీ రాజ్**

**గద్వాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
పేదలందరికీ ఇంది రమ్మ ఇండ్లు,ఇట్టి స్థలాలు ఇవ్వాలని ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.రాజ్ డిమాండ్ చేశారు. సుమారు రెండు లక్షల 50 వేల జనాభా ఉన్న నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇంటి స్థలం లేక,పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు,అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలని,అలాకాకుండా కమిటీల ఎంపికకు సంబంధించి ఆయా గ్రామాలు మున్సిపాలిటీల వారిగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచించిన తన అనుయాయుల పేర్లను సిఫారసులు చేస్తున్నారని అది సరైనది కాదన్నారు,ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లకల్ మండల అధ్యక్షుడు ఉల్లిగడ్డలు గోవిందు,ప్రధాన కార్యదర్శి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేట ప్రెస్క్లబ్ లో సాయిబాబా సంస్మరణ సభ

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** ఇటీవల మరణించిన సామాజిక ఉద్యమకారుడు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబా సంస్మరణ నేడు రుగుతుందని సాయిబాబా సంస్మరణ సభ నిర్వహణ కమిటీ తెలిపింది..సామాజిక మార్పు కోసం, ఆదివాసీల హక్కుల కోసం, పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం సాయిబాబా తన జీవితాంతం పోరాటం చేశాడని తెలిపారు.90 శాతం అంగ వైకల్యం ఉన్నా మొక్కవోని ధైర్యం తో విద్యనభ్యసించి ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాధ్యతలు చేపట్టి ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దాడని తెలిపారు.. కులము, మతము లేని సమాజం కోసం.. సమాజం లో అణిచివేత కు గురైన వర్గాల కోసం పోరాటం చేశాడని తెలిపారు.అలాంటి వ్యక్తి పై ప్రభుత్వాలు తప్పుడు కేసులు బాణాయించి 10 సంవత్సరాలు అక్రమంగా జైల్లో పెట్టారని తెలిపారు. జైల్లో తీవ్ర అనారోగ్యానికి గురై బెయిల్ పై ఆరు నెలల క్రితం నర్దోషిగా విడుదలైన సాయి బాబా వారం రోజుల ఇటీవల అనారోగ్యానికి గురై మృత్యు వాత పడ్డాడని తెలిపారు.జీవితాంతం ప్రజల కోసం పోరాడిన సాయిబాబా ను స్మరించుకోవాలనే ఉద్దేశ్యం తో సిద్దిపేట లోని వివిధ ప్రజా సంఘాలు, రచయిత ల సంఘాలు కలిసి సాయి బాబా సంస్మరణ సభను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నేడు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే ఈ సభలో సాయిబాబా కూతురు మంజీర తో పాటు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రచయితలు, సాయిబాబా అభిమానులు హాజరు కావాలనికమిటీ పక్షాన టీజీ సీ ఎల్ సీ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి, టీపీఎఫ్ నాయకుడు సత్తయ్య తదితరులు కోరారు.


## టిపిఎస్ఏ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్దిపేట ఎంపీడీఓ బ్లాక్ ఆఫీస్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ జిల్లా అధ్యక్షుడు గా జి .చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి గా ఎల్ విజయ్ కుమార్,ట్రెజరీ గా వి రాంరెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడు గా ఎండి ఫహీం,వైస్ ప్రెసిడెంట్ లు గా బండి రాజు,డి రాములు,ఎస్ శ్రీకాంత్,పి రాజమణి, జాయింట్ సెక్రటరీ గా పి గణేష్,బి మహేష్,ఎం శోభ, బి అరుణ శ్రీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా బి నర్సింలు,యేటి బాబు,పబ్లిసిటీ సెక్రెటరీ గా బి సతీష్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా ఏ రవి,సి హెచ్ హరిప్రసాద్, జె మాధవ్, జి చక్రపాణి,బి రజిత,ఎన్నిక పరిశీలకులు గా ఎండి, మహమ్మద్ జహీరోద్దీన్ ఎంపీ ఓ,దేశరాజు శ్రీనివాస్ రావు,మాజీ అధ్యక్షుడు ఎం విష్ణు పాల్గొన్నారు

# ఉమామహేశ్వర ఆలయ హుండీ లెక్కింపు





**- 9,90,000 285 రూపాయల ఆదాయం**

**- ఆలయ చైర్మన్ మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్ర హుండీ లెక్కింపు శనివారం చైర్మన్ మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు ఎండోమెంట్ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీ లెక్కింపులో ఉమామహేశ్వర క్షేత్రానికి 9 లక్షల 90 వేల 285 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ ఆదాయం ఆరు నెలల 23 రోజులకు ఆలయానికి ఆదాయం వచ్చిందని సంబంధిత అధికారులు చైర్మన్ ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర పాలకమండలి సభ్యులు సంబు వెంకటరమణ, వినోద్ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

**ఉమామహేశ్వర ఆలయానికి వీల్ చైర్ వితరణ**
శ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిలుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రానికి హైదరాబాద్ కూకట్పల్లికి చెందిన హొమియోపతి వైద్యులు స్వాతి,, శ్రీనివాస్ దంపతులు శనివారం ఆలయం వద్ద సందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఉమామహేశ్వర దేవస్థానంలో వృద్ధులకు వికలాంగుల కోసం ఇబ్బందులు కలగకుండా వీల్ చైర్ దేవస్థానానికి ఇవ్వడం జరిగిందని ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవరెడ్డి పేర్కొన్నారు. ఉమామహేశ్వర క్షేత్రం ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని నిత్య అన్నదానం చేయడం అభినందనీయమని తెలుపుతూ తమ వంతు సహాయంగా ఆ దంపతులు నిత్యా అన్న దానం కొరకు 5000 రూపాయల చెక్కును చైర్మన్ ఈఓ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ వీల్ చైర్ వితరణతో పాటు అన్నదానానికి 5000 రూపాయలు విరాళంగా ఇచ్చిన ఈ దంపతులకు అభినందనలు తెలుపుతూ ఉమామహేశ్వర స్వామి కృప ఆ దంపతులపై ఉండాలని మాధవరెడ్డి అకాంక్షించారు. చైర్మన్ వెంట ఈవో శ్రీనివాసరావు, దాతలు భక్తులు పాలకమండి సభ్యులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**మండల విద్యాధికారి సత్యనారాయణ**





**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 26 :** ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ సూచించారు. శనివారం నాడు మండల పరిధిలోని రంగంపేట ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలకు ప్రార్థన సమయానికి వెళ్లిన ఎంఈఓ ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను మధ్యాహ్న భోజన వంటకాల రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేసి మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, సిఅర్ పి రాములు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**-రాయపోల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి**
పేదరికంతో కొట్టుమిట్టాడుతూ తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోవడానికి కూడా డబ్బులు లేకుండా మృతి చెందిన ఆటో డ్రైవర్ మంగలి యాదగిరి కుటుంబానికి బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మంగలి స్వామి. శనివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆటో డ్రైవర్ మంగలి యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ యాదగిరి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడని, ఆటో నడిపితే ఉపాధి లేకపోవడంతో కుటుంబ పోషణ కష్టమయ్యింది. అనారోగ్యానికి గురైతే కూడా చికిత్స తీసుకోవడానికి డబ్బులు లేకపోవడంతో మృతి చెందడం చాలా బాధాకరం. యాదగిరి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమం నర్సింలు, కుమార్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన కానిస్టేబుల్ల కుటుంబ సభ్యులు







## పని భారం తగ్గించాలని ప్రభుత్వానికి డిమాండ్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ కానిస్టేబుల్లు కుటుంబ సభ్యులతో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నాకు దిగారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని సాగర్ రహదారిపై టీజీఎస్పి 3వ బెటాలియన్ కానిస్టేబుల్లు కుటుంబ సభ్యులతో కలిసి పని భారం తగ్గించాలంటూ రాస్తా రోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డీసీపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి పలు డిమాండ్ లను తెలిపారు. బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను తొలగించి, ప్రస్తుత కాలానుగుణంగా మార్చాలని అన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో తెలంగాణలో కూడా ఏ పోలీస్ విధానం అమలు చేయాలంటూ కోరారు. ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి కుటుంబానికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరి నశించాలని వాపోయారు. ఉన్నత అధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుండి విముక్తి కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి చేతుల్లోనే హోం శాఖ ఉన్నందున తమ బ్రతుకులను కూడా ఆయన చేతుల్లోనే ఉన్నాయంటూ దీనికి ఆయనే బాధ్యత వహించాలని సూచించారు. ఈ ఘటనలో బెటాలియన్ కుటుంబ సభ్యులకు పోలీసులకు తోపులాటలు జరగడంతో ఉద్రిక్తత నెలకొంది.

## అంగన్వాడి కేంద్రాల్లో ఇ.సి.సి.ఈ డేలు నిర్వహించాలి



**సిర్గాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శనివారం అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అజీయ్ ప్రేమ్జీ సభ్యులు మణికుమార్ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్వాడీ పిల్లల బరువులను, ఎత్తులను కొలతలను, చూసి పిల్లలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందెలాగ చూడాలన్నారు. ఫుడ్ స్టాకుల రికార్డులను తనిఖీ చేశారు. అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ వారు వర్క్ షాపులల్లో నేర్చిన విషయాలు పిల్లలతో సక్రమంగా నిర్వహించాలన్నారు. కద్పల్ అంగన్వాడీ టీచర్లు ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రీస్కూల్ కృత్యములు ప్రతి రోజు నిర్వహిస్తు పిల్లలు నేర్చుకునేలాగ అవకాశాలు ఇవ్వలని తెలియ జేశారు. ప్రతి అంగన్వాడిలో "పువ్వుల రోజు" అద్భుతంగా చేస్తున్నారని కొనియాడారు. ఇదే విధంగా ఇసిసిఈడీలు అన్ని అంగన్వాడీలల్లో నిర్వహించాలన్నారు. మరియు తల్లిదండ్రుల ముందు పిల్లలు ఈ నెలలో నేర్చుకున్న ఆట, పాటలను ప్రదర్శింపజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి, పుష్పలత, సావిత్రి, మసూద్ బి తదితరులు పాల్గొన్నారు.


## నూతన మెడికల్ షాప్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే





**సిర్గాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామంలో నూతన మెడికల్ ను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించారు. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఏదైనా మెడిసిన్ అవసరం ఉంటే పక్క గ్రామానికి వెళ్లాల్సిన అవసరం ఉండేది. ఇక అలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా కద్పల్ గ్రామం, కద్పల్ తండా, ఖాజాపూర్ కి దగ్గరలో ఉంది కాబట్టి అందరికి అందుబాటులో ఉంటుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిని బన్సీలాల్ శాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ, ఎం. భూమ్ రెడ్డి, కె.హన్మంత్ రెడ్డి, అహ్మద్ సాబ్, సిహెచ్.రాజా మల్లయ్య, బి.సంగమేష్, కె.అశోక్, కె.సాయిలు, జి.నాగారాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ..అందజేత



**పాపన్నపేట, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):** మండల పరిధి లోని పోడిచన్ పల్లి తండా ప్రాథమిక పాఠశాలకు మెదక్ పట్టణానికి చెందిన సి.హెచ్ సురేష్ రూ.10 వేలు విలువ గల టీవీ ని అందజేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ బోధనకు టీవీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కాగా ఆయనకు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి,ఉపాధ్యాయులు నాగేశ్వర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశం తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విజేత టెక్నో స్కూల్ విద్యార్థుల ఎంపిక

**శామీర్ పేట్, అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శామీర్ పేట్ మండలం తుర్కపల్లి లోని విజేత టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు శనివారం పాఠశాల చైర్మన్ రామ్ రెడ్డి తెలిపారు. ఈనెల 25వ తేదీన వికారాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో వై.జస్వంత్, అంకుష్ రెడ్డి, అండర్ 14 బాలబాలికల విభాగంలో అక్షిత,శ్రావణి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 28,29,30, తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ విద్యార్థులను అభినందించారు.



## ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ ఆలీ బదిలీ



**ఘట్కేసర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న సాబేర్ ఆలీని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ గా బదిలి చేశారు. మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న బి.చంద్రశేఖర్ ను ఘట్కేసర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా బదిలి చేసినట్లు తెలంగాణా ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

## రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్లు..!

**పట్టించుకోని పోలీసులు.**



**నందిగామ, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** ప్రమాదాలకు నిలయంగా మారిన దర్గా రోడ్డు, ఓ పక్కన బైపాస్ ఓ పక్కన ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ రోడ్డు రద్దుగా జహంగీర్ పీర్ దర్గాకు పదుల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేశారు. కొత్తూరు మండలంలోని జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో వారి ఇష్టానుసారంగా జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో పార్కింగ్ చేస్తారు. దర్గాకు వెళ్లే బస్సులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు స్థానిక పోలీసులు కానీ ట్రాఫిక్ పోలీసులు కానీ పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక కొత్తూరు పోలీస్ ట్రాఫిక్ పోలీస్ పట్టించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ నాయకుని అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ అక్టోబర్ 26(ప్రజాజ్యోతి)** నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘగొని సాయ గౌడ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, కల్హెర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామ్ చందర్ పటేల్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కిష్టారెడ్డి, భాస్కర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధువులమంటూ మభ్యపెట్టి బంగారం స్వాహా..


- బంగారం అపరించిన నలుగురు వ్యక్తుల అరెస్టు
- ఒంటరిగా వెళ్తున్న వ్యక్తి వద్ద బంగారం దొంగిలింత
- పూజలు చేసి ఇస్తామని ఉంగరం అపహరణ
- తక్కల్లపల్లి గేటు వద్ద దొంగతనం ఘటన
- పోలీసుల వాహనాల తనిఖీ.. నిందితుల అరెస్టు



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** సాధువులమంటూ ఒంటరిగా వెళ్తున్న ఓ వ్యక్తిని మభ్యపెట్టి వ్యక్తి వద్ద బంగారాన్ని స్వాహచేసిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.సిఐ శంకర్ కుమార్ శనివారం తెలిపిన వివరాల మేరకు ఈనెల 23న తక్కల్లపల్లి గేటు వద్ద అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దెంది మాధవరెడ్డి దారిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలోనే సాధువుల వేషధారణలో ఉన్న నలుగురు వ్యక్తులు తెలుపు రంగు కారులో వచ్చి ఇక్కడ సేద తీయడానికి అనుకూలమైన ప్రదేశం ఏదైనా ఉందా అంటూ మాటలతో మధ్య పెట్టారు. అనంతరం తమ వద్దనున్న రుద్రాక్ష, విభూది ఇచ్చి అతని వద్దనున్న అర్ధతులం బంగారు ఉంగరాన్ని ఇస్తే పూజలు చేసి ఇస్తామని నమ్మబలికారు. దీంతో వారి మాయమాటలు నమ్మి ఆయన తన వద్దనున్న ఉంగరాన్ని ఇవ్వగానే వెంటనే నలుగురు దొంగలు అక్కడినుంచి పారిపోయారు. కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈనెల 25న మాల్ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ఉంగరాన్ని దొంగలించిన నలుగురు వ్యక్తులు కారులో పట్టుబడ్డారని పేర్కొన్నారు. ఎ -1గా కవార్నాద్.(40), ఎ -2 గా సావ్ నాద్ (32), ఎ -3 గా పర్దేశి నాద్ (25), ఎ -4గా ప్రేమ్ నాథ్ (22) నిందితులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. కాగా వీరంతా గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిని జైలుకు పంపినట్లు స్పష్టం చేశారు.

## వారసత్వ ఆస్తిలోహక్కులు పొందలేకపోతున్న కుమార్తెలు

### దేశ వ్యాప్తంగా సన్ ఫీస్ట్ నిర్వహించిన సర్వేలో వెల్లడి




**ముషీరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలో కుమారుల వలె కుమార్తెలకు కూడా కుటుంబ వారసత్వ ఆస్తిని పొందేందుకు సమాన హక్కులు ఉన్నప్పటికీ, వాస్తవానికి ఇది సత్య దూరంగానే ఉంటుందని, కేవలం ఏడు శాతం కుమార్తెలు మాత్రమే ఆ వారసత్వ హక్కులు పొందుతున్నారని సన్‌ఫీస్ట్ సర్వే వెల్లడించింది. ఈ మేరకు విల్ ఆఫ్ చేంజ్ ప్రచారం ద్వారా చేసే కార్యక్రమంలో భాగంగాసన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ పరిశోధన నిర్వహించింది. ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్, కేక్స్ క్లస్టర్ ఆఫీసర్ అలీ హారిస్షేరీ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం 7 శాతం కుమార్తెలు మాత్రమే వీలునామా ద్వారా సమాన వారసత్వాన్ని పొందుతున్నారని తమ అధ్యయనంలో తేలింది అన్నారు. బేటియన్ పరాయధన్ హెూతిహైన్(కుమార్తెలు చివరికి వేరొకరి బాధ్యత) అనే దీర్ఘకాల నమ్మకం ఇప్పటికీ భారతీయ కుటుంబాలలో చాలా ప్రబలంగా ఉందన్నారు. భారత దేశంలో చాలా మంది తల్లులు తమ వారసత్వ ఆస్తి దగ్గరకు వచ్చేసరికి తమ తల్లిదండ్రుల నుంచి అన్యాయమైన ప్రవర్తనను వారు ఎదుర్కొన్నారన్నారు. తమ కుమార్తెల కోసం వారు తమ స్వంత కుటుంబాలలో ఇప్పుడు నిజంగా మార్పును ప్రేరేపించగలరని, 'విల్ ఆఫ్ చేంజ్' ప్రచారం ద్వారా, కుమార్తెలకు సమాన వారసత్వ హక్కులను నిర్ధారించడానికి, మార్పును తీసుకురావటానికి తల్లులను ప్రేరేపించగలమని మేము ఆశిస్తున్నామని అన్నారు. కాలంతో పాటుగా భారతదేశంలో తల్లులు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం, తమకు సంబంధించిన వివిధ సమస్యలపై బలంగా తమ వాణిని వినిపించాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తున్నారన్నారు. తల్లులను ప్రభావితం చేసే కారణాలపై పనిచేయడం ద్వారా ప్రసిద్ధి చెందిన బ్రాండ్, ఐటిసి సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, దాని గత ప్రచారాల ద్వారా వారికి స్ఫూర్తినిస్తోందని, ఈ బ్రాండ్ యొక్క తాజా కార్యక్రమం 'విల్ ఆఫ్ చేంజ్' వారసత్వ విషయాలలో కుమార్తెలను పరిగణలోకి తీసుకోకపోవటం అనే లోతుగా పాతుకుపోయిన సామాజిక పక్షపాతంపై దృష్టి సారించిందని చెప్పారు.

## కబడ్డీ విజేతలు విజ్ఞాన్స్ బో ట్రీ గచ్చిబౌలి కేంద్రీయ విద్యాలయం



**ముషీరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్-24 ఎడిషన్ లో 12వ రోజు యువ క్రీడాకారులకు సరికొత్త అనుభూతిని ఇచ్చింది. తమిళ తలైవాస్‌కు చెందిన ప్రో కబడ్డీ లీగ్ స్టార్స్ నరేందర్ కండోలా, సచిన్ తన్వర్, బెంగళూరు బుల్స్‌కు చెందిన అజింక్యా పవార్ శనివారం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంను సందర్శించారు. హైదరాబాద్‌కు చెందిన యువ కబడ్డీ ఆటగాళ్లను అభినందించి వారిలో ఉత్సాహం, స్ఫూర్తిని అందించారు. పీకేఎల్ స్టార్ల మాటలతో స్ఫూర్తి పొందిన విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్(నిజాంపేట) జట్టు అండర్14 బాలుర కబడ్డీ ఫైనల్లో రెయిన్‌బో స్కూల్(చింతల్)పై స్ఫూర్తిదాయకమైన విజయం సాధించింది. గచ్చిబౌలి కేంద్రీయ విద్యాలయం జట్టు అండర్ 14 బాలికల కబడ్డీ ఫైనల్‌లో స్వర్ణం సాధించింది. మరోవైపు గచ్చిబౌలి స్టేడియం బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. అండర్-16 బాలికల వాలీబాల్ టైటిల్‌ను శేరిలింగంపల్లి కార్నర్‌స్టోన్ స్కూల్ గెలుచుకోగా, అండర్-16, అండర్-18 బాలుర వాలీబాల్ ఫైనల్స్‌లో మేడ్చల్ విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్, గచ్చిబౌలి కేంద్రీయ విద్యాలయం విజేతలుగా నిలిచాయి. ఫుట్‌బాల్‌లో ఖాజాగూడ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ జట్లు అండర్ -16, అండర్ -18 బాలుర విభాగాల్లో స్వర్ణాన్ని గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

## అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రా కు అర్హత సాధించిన శాన్వీ లట్టాల



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

బీఅస్సాం స్టేట్ డిబ్రుగర్ లో 24 వ తేది అక్టోబర్ నుండి జరుగుతున్న అండర్13 ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024 లో మణికొండ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ క్రీడాకారిని శాన్వీ లట్టాల అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రా కి అర్హత సాధించింది... చివరి రౌండ్ లో అస్సాం క్రీడాకారిని తనిస్క గౌనవర్ మీద వరుస సెట్స్ లో 15/11,15/13 గెలుపొందింది. కాగా అతి చిన్న వయసులో అంటే 9 సంవత్సరాల శాన్వి లట్టాల అండర్13 అల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నమెంట్ లో మెయిన్ డ్రా కి అర్హత సాధించి రికార్డ్ సృష్టించింది.ఈ సందర్భంగా శాన్వి లట్టాల ని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తు లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలి అని ఆశీర్వదించారు. శాన్వి లట్టాల ఆడుతున్న మొట్ట మొదటి అండర్13 ర్యాంకింగ్ టోర్నీలోనే రెండు ఈవెంట్స్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో మెయిన్ డ్రా కి అర్హత సాధించినందుకు అంతర్జాతీయ క్రీడాకారులు జేబీఎస్ విద్యాధర్, బి.వి.ఎస్ .కె లింగేశ్వరావు అభినందించారు. బ్యాడ్మింటన్ లో శాన్వి కి మంచి భవిష్యత్ ఉంటుందని ఇంటర్నేషనల్ అంపైర్ సంపతిరావు సూరిబాబు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




## టపాసుల దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

**శామీర్ పేట్, అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి)**

దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు సంబంధించి నిబంధనలను పాటించాలని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ ఆదేశించారు. శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఆయన టపాసుల దుకాణదారులతో సమావేశమయ్యారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదని తెలిపారు.లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున మండల ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాకాయలు అమ్మే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై లు పోలీసు సిబ్బంది, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసితో పిజ్జా హట్ భాగస్వామ్యం




**ముషీరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** ఆహార పరిశ్రమలో దిగ్గజాలు, పిజ్జా హట్, ఐటిసి ఒక భాగస్వామ్యంలో భాగంగా మొదటిసారి చేతులు కలిపాయి. ఇందులో భాగంగా పిజ్జా హట్ తమ మెనూలో అత్యధికంగా అమ్ముడవుతున్న సన్‌ఫీస్ట్ పానీయాలు డార్క్ ఫాంటసీ మిల్క్‌షేక్, మ్యాంగోస్మూతీని జోడించనుంది. నాణ్యత ఆవిష్కరణలపై భాగస్వామ్య దృష్టితో, ఈ భాగస్వామ్యం అన్ని విభాగాలలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా మెరుగైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఐటిసి ఫుడ్స్‌డైరీ అండ్ బెవరేజెస్ హెడ్ వివేక్ కూక్కల్, పిజ్జా హట్ డైరెక్టర్ రోహన్ పెవేకర్ చెప్పారు. పండుగ సీజన్‌తో పాటు, ఎక్కువమంది ఇష్టపడే సన్‌ఫీస్ట్ పానీయాలు ఇప్పుడు పిజ్జా హట్ యొక్క అభిరుచి కలిగిన వినియోగదారులకు ప్రత్యేక వేడుకను జోడిస్తాయన్నారు. దీపావళి సమావేశాలు లేదా రాబోయే ఉత్సవాలైనా, రెండు ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన పానీయాలు ఆనందకరమైన భోజనంతో పాటు సంపూర్ణంగా జతచేయబడతాయని, చాక్లెట్ ప్రియులకు సరైన ఎంపికగా డార్క్ ఫాంటసీ మిల్క్‌షేక్ నిలుస్తుందన్నారు. క్రీమీ, వెల్వెట్ మిల్క్‌షేక్ బేస్‌లో సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ యొక్క సిగ్నేచర్ రుచిని బెల్జియన్ చాక్లెట్‌తో మిళితం చేస్తుందని, మ్యాంగోస్మూతీలో పండిన మామిడి పండ్ల తియ్యదనం మరియు పండు, క్రీమ్‌నెస్ యొక్క ఆహ్లాదకరమైన సమ్మేళనం ఉంటుందని చెప్పారు.

# అభివృద్ధికి పెద్దపీట వేయాలి

### జిహెచ్ఎంసిడిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ట్యాంక్ బండ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ కే. ఇలంబరితి ఐఏఎస్ ని కలిసి ప్రత్యేక చొరవ తీసుకొని మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి వచ్చేటువంటి టాక్స్ ల ఆదాయం నిధులు తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. చింతలకుంట హర్ష టయోటా మల్లికార్జున నగర్ కమాన్ రోడ్డు సాయినాథ్ కాలనీ, బ్యాంక్ కాలనీ, పద్మావతి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలకు ప్రధాన రహదారి మరియు సుబ్బయ్య హెూటల్ వెనకాల ఆగమయ్య నగర్ రోడ్లను వెంటనే నూతన రోడ్లు వేయాలని తెలిపారు. 20 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి శివం హిల్స్, దుర్గా నగర్ నుండి ప్రగతి నగర్ రోడ్డు, రాజరాజేశ్వరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-1, ఫేస్-2 బాలాజీ నగర్ ట్రంక్ లైన్ రోడ్ వరకు సిసి రోడ్ల అభివృద్ధి పనులు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ని కోరారు.

గత జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు కేటాయించడం జరిగిందని దాదాపు మూడు కోట్ల 19 లక్షల 90000 సి సి రోడ్ల అభివృద్ధి పనులులి అన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయని 10 రోజుల్లో పనులు మొదలవుతాయని ఇంకా 4 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కొరకు ప్రపోజల్స్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ప్రతి సంవత్సరం దాదాపు 500 కోట్ల రూపాయలు ఇంటి నిర్మాణ పర్మిషన్స్ ద్వారా, ఇంటి టాక్స్ ల ద్వారా, వివిధ టాక్స్ ల రూపంగా జిహెచ్ఎంసికి ఆదాయం వస్తుందని అదే తీరుగా తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించాలని గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కి కార్పొరేటర్లందరూ వివరించడం జరిగిందని ఇప్పుడు సానుకూలంగా అధికారులు స్పందించి నిధులు కేటాయిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నియంతృత్వ ధోరణిలతో అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేసేవారని ఇప్పుడున్న ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను, కావాల్సిన అభివృద్ధి పనులకు పెద్దపేట వేస్తున్నారని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కీ, గత జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కి, ఇప్పుడున్న కే. ఇలంబరితి ఐఏఎస్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ పాటిల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 10లక్షల రూపాయలతో సీసీ కెమెరాలు..

### మూడవ నేత్రం ఉంటే ఆకతాయిల ఆటలు సాగవు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ వార్డులో సుమారు పది లక్షల రూపాయలతో 50 హైట్ డెఫినిషన్ నైట్ విజన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు కార్పొరేటర్ ఆదేశాలతో అంబెద్కర్ నగర్ మరియు గాయత్రి నగర్ కాలనీ అధ్యక్షులు సంబంధిత నిపుణులతో అంబేద్కర్ నగర్ మరియు ఈస్ట్ గాయత్రి నగర్ కాలనీలో సర్వే చేయడం జరిగింది.

ముఖ్యంగా అంబేద్కర్ నగర్ లో గత కొన్ని నెలలుగా జరుగుతున్నటువంటి దొంగతనాలు రాత్రివేళ అనుమాస్పద వ్యక్తులు తిరుగుతున్న సందర్భంగా ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని కార్పొరేటర్ తెలియజేశారు.

తొందరలోనే ఈ కెమెరాలు ఏర్పరిచి ప్రజలకు మరియు పోలీస్ వారికి. అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని కార్పొరేటర్ తెలియచేసారు

సర్వేలో అంబెద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు బైగళ్ల ఓంప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు కాల కుమార్, ఈస్ట్ గాయత్రీ నగర్ శ్రీరామ్ నాయక్ , శ్రీ గాయత్రి నగర్ సూదకేషవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ ఫర్ ఆల్ ఛాంపియన్‌షిప్స్

### యువ కబడ్డీ ఆటగాళ్లలో స్ఫూర్తి నింపిన ప్రొ కబడ్డీ స్టార్స్

**ముషీరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) ఛాంపియన్‌షిప్ హైదరాబాద్ అంచెలో ప్రో కబడ్డీ లీగ్ స్టార్లు సందడి చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఔత్సాహిక కబడ్డీ ఆటగాళ్లను అభినందించి వారిలో ఉత్సాహం, స్ఫూర్తిని కలిగించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన అండర్-14 బాలబాలికల ఫైనల్స్‌ను చూసేందుకు తమిళ్ తలైవాస్ డైనమిక్ రైడర్లు నరేందర్ కండోలా, సచిన్ తన్వర్, బెంగళూరు బుల్స్ అజింక్యా పవార్ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంను సందర్శించారు. యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సచిన్ తన్వర్ మాట్లాడుతూ యువ క్రీడాకారులకు ప్రారంభ దశలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన విషయం. నేను పాఠశాలలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి టోర్నమెంట్లలో ఆడేవాడిని. మొదట్లో 200-250 మంది మాత్రమే చూడటానికి వచ్చేవారు, కానీ ఇప్పుడు కబడ్డీ ప్రజాదరణ బాగా పెరిగింది. ఆటను ప్రోత్సహించేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నాడు. అజింక్య పవార్ మాట్లాడుతూ ఆటలు, చదువును సమతుల్యం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. ఇప్పుడు అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ యువ ఆటగాళు తమ చదువు, క్రీడలు రెండింటిపై దృష్టి పెట్టాలి. రెండింటి మధ్య సమతుల్యతను కాపాడుకోవాలి. విద్య కూడా క్రీడలతో సమానంగా ముఖ్యమైనదని ఔత్సాహిక క్రీడాకారులకు సలహా ఇచ్చాడు. తన వ్యక్తిగత అనుభవం నుంచి నరేందర్ కండోల పాఠశాల స్థాయి పోటీల కీలక పాత్రను నొక్కిచెప్పాడు. కబడ్డీ ఎదుగుదల అట్టడుగు స్థాయి నుంచి మొదలవుతుంది. ఈ క్రీడను అభివృద్ధి చేయడంలో పాఠశాల ఆటలు కీలక పాత్ర పోషిస్తాయి. నా స్వంత ప్రయాణం దీనికి నిదర్శనం. నేను మా గ్రామంలో సాధారణ ఆటలతో ప్రారంభించాను. పాఠశాల పోటీలకు వెళ్లాను. చివరికి నా కెరీర్‌ను ఎంచుకున్నాను. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్‌లో కబడ్డీ విజేతలకు స్ఫూర్తినిస్తారని ఆశిస్తున్నట్లు కండోలా చెప్పాడు.

## గడ్డి అన్నారం ప్రజలతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం



### ఎమ్మెల్యే దీవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ చుట్టుప్రక్కల ప్రజలు మరియు వివేకానంద నగర్ చుట్టుపక్కల ప్రజలు కలవడం జరిగింది. గతంలో రెడ్డి బ్రదర్స్ గల్లీ నుంచి వివేకానంద నగర్ వరకు 1200 ఏం.ఏం.డయా ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది. అయితే అట్టి స్థానంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టదలచుకున్నా నేపథ్యంలో కాలనీవాసులు వచ్చి మాకు ఎలాగూ ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది. కావున సరూర్ నగర్ చెరువు నుంచి వచ్చే వరదనీరు పోవడానికి నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం డివిజన్ పరిధిలో మరొక చోటకు తరలిస్తే అట్టి కాలనీవారికి ప్రయోజనం ఉంటుంది అని వారు సుధీర్ రెడ్డి గారిని కోరడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీరు కోరిన విధంగా గడ్డిఅన్నారం డివిజన్ నందు అవసరం ఉన్న ప్రదేశంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, రమణరెడ్డి, యాదాశంకర్, దేవేందర్ రెడ్డి మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పాషా నరహరి ఆదర్శంతో సిపిఎం విస్తరణకు కృషి చేయాలి

- మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య
- చింతపట్లలో ఘనంగా పాషా నరహరి 35వ వర్ధంతి



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** చింతపట్లలో కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 35వ వర్ధంతి సందర్భంగా ఆ నాయకులు అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య మాట్లాడుతూ పేద ప్రజలు పని కల్పించాలని కూలి పెంచాలని భూమి పంచాలని వెట్టి చాకిరి విముక్తికై పోరాడిన ఎర్ర మందారాలు పాషా నరహరి అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో పేద విద్యార్థులు చదువుకోవాలని గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం పాషా నరహరి కృషి ఉందని అన్నారు. పాషా నరహరిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని గ్రామంలో సిపిఎం పార్టీ విస్తరణ కోసం పేద ప్రజల సమస్యల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శులు సిహెచ్. సత్యం, సభ్యులు అర్చన తదితరులు పాల్గొన్నారు.

# మూసి పునరుజ్జీవం కోసం నడుం బిగిద్దాం





- టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రష్ యాదవ్
- మూసి నది ప్రక్షాళనకు మద్దతుగా కాంగ్రెస్ భారీ ర్యాలీ

**ఘట్కేసర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని నిజం చేయాలంటే మూసి జీవనం కోసం నడుం బిగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం మూసీ పరివాహక ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మూసి పునరుజ్జీవనం కోసం కాంగ్రెస్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ నుండి పిలయిపల్లి-మక్త ఆనంతారంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూసి పునరుజ్జీవం కోసం ముఖ్యమంత్రి పట్టుదలతో ఉన్నారని మూసి నదిని శుద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి, కులవృత్తులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మాజీ జిల్లా చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమిండ్ల ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాక్రిష్ణ ముదిరాజ్, కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ మాచ్చేందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మెడబోయిన వెంకటేష్ ముదిరాజ్, సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ బోక్క ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె.నాగరాజు ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్, రహీమ్, నర్సింగ్ రావు, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూఖ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిరాజ్, బొక్క సత్తి రెడ్డి, మేకల సునీల్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎర్రజెండా నాయకత్వాన పేదలందరినో చైతన్యం చేశారు

- సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బర్ల మల్లేష్
- నానక్ నగర్ లో ఘనంగా పాషా నరహరి వర్ధంతి

**యాచారం, అక్టోబరు 26 (ప్రజాజ్యోతి):** వెట్టిచాకిరి నుండి పేద ప్రజలను విముక్తి చేయడం కోసం, దున్నేవానికి భూమి కావాలని పోరాటలెన్నో నిర్వహించిన ఘనత  పాషా నరహరిలదే అని సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బర్ల మల్లేష్ అన్నారు. నానక్ నగర్ లో కామ్రేడ్ మహబూబ్ ఫాషా నరహరి 35వ వర్ధంతిని తాజా మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాషా నరహరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ.. పాషా నరహరి చిన్నప్పటినుంచి అనేక కష్టాలు పడుతూ సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఎర్రజెండా నాయకత్వన పేద ప్రజలందరినీ చైతన్యం చేసిన వారి స్ఫూర్తితో నేటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూనే ప్రజల్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బుక్క చెన్నయ్య, బర్ల పర్వతాలు, కొప్పు యాదయ్య, చల్ల రాంరెడ్డి, దంతుక రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల పనితీరును పరిశీలించిన ఎన్నారై బృందం



**శామీర్ పేట్ , అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)**
స్వయం సహాయక సంఘాల పనితీరును ఎన్నారై బృందం పరిశీలించారు. శనివారం శామీర్ పేట మండలం తుర్కపల్లిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆరోగ్యం, పోషణ విషయాల  గురించి ప్రతి  సంఘ సభ్యులు ఏ విధంగా చేసుకుంటున్నారో తెలుసుకోవడానికి ఢిల్లీ నుంచి ఎన్నారై బృందం సభ్యులు ప్రియాంక సాహెూ, గ్రామ  సంఘంలోని ఎస్ హెచ్ ఎస్ జి సభ్యులతో నేరుగా మాట్లాడి వారు చేస్తున్న అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, బాలింతల గురించి వివరాల అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలు ఆరోగ్య పోషణపై మంచి అవగాహన కలిగి ఉన్నారని ఆమె కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎస్ సి ఆర్ పి డైరెక్టర్  ప్రశాంతి, డిపిఎం సురేఖ, ఏపీఎం సురేష్ రెడ్డి,  అంగన్వాడి సూపర్వైజర్ రేణుక నాగమణి, డాక్టర్ శృజన, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు అనురాధ, విజయ లక్ష్మీ,  వివోఏలు, ఆశా కార్యకర్త, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల దొంగల ముఠా. కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు.

### చోరీ సొత్తు రికవరీ. బంగారం. వెండి. వస్తువులు స్వాధీనం.

**కల్హేర్. 26.అక్టోబర్ ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని  మండల కేంద్రమైన కల్హేర లో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసి నారాయణఖేడ్ కు తరలించినట్లు కల్హేర్ పోలీస్ అధికారి  ఎస్.ఐ. వెంకటేశం  తెలిపారు. కల్హే ర్ కు  దొంగల బాధిత కుటుంబం బత్తిని పద్మ భర్త సంగ య్యతో కలిసి ఈ నెల 15న ఇంటికి తాళం వేసి.వారి  పంట  చేనులో సోయా పంట కోయడానికి వెళ్లారు.ఆదే అనుకూల సమయంలో భావించి కల్హేర్కు గ్రామానికి చెందిన మీసాల గంగవ్వ, శేగోళ్ల చంద్ర కళ, అల్లాపురం ఉమా. కలసి బత్తిని సంగయ్య ఇంటిలోకి చొరబడి పెట్టెలో ఉన్న రెండు తులాల బరువు ఉన్న  బంగారు పుస్తెల తాడు, ఐద మాసాల బంగారు కమ్మలు, 20 తులాల వెండి కడియాలు, 10 తులాల వెండి పట్టె గొలుసులు, నగదు రూ.30 వేల  దొంగలించడం జరిగింది .  కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి దొంగతనం చేసిన నిందితుల నుంచి చోరీ సొత్తు రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కావున అనుమానం ఉన్న వ్యక్తులు.మహిళలు గాని   తమ పరిసరాల్లో సంచరించినచో వెనువెంటనే పోలీస్ శాఖను సంప్రదించాలని.అలాగే 108. మరియు 100 డయల్ చేసి పోలీసుల సహాయ సహకారాలు  ప్రజలు తీసుకోగలరు తెలిపారు

## సనాతన హిందూ ధర్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అరుణ్ కుమార్ శర్మ



**శామీర్ పేట్ , అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)**
సనాతన హిందూ ధర్మ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి. అరుణ్ కుమార్ శర్మ నియమితులయ్యారని సనాతన హిందూ ధర్మ తెలంగాణ ప్రధాన కార్యదర్శి తిరుమల మనోహరాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన గ్రామ పౌరోహితులు బి. అరుణ్ కుమార్ శర్మ శనివారం మాట్లాడుతూ తనపై నమ్మకంతో సనాతన హిందూ ధర్మ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ ధర్మానికి ఎలాంటి హానీ సహించేది లేదని చెప్పారు. అందరి సహకారంతో సనాతన హిందూ ధర్మాభివృద్ధికి ముందుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని కోరారు. ప్రపంచంలో హిందూ ధర్మాన్ని మించింది ఏది లేదని, ప్రపంచం మొత్తం భారత్ లోని హిందూ ధర్మం వైపు చూస్తున్నారని చెప్పారు. హిందూ ధర్మానికి ఎక్కడ హాని తలపెట్టిన సహించేది లేదని తెలిపారు.

## పుట్టినరోజు వృద్ధాశ్రమంలో అన్నదానం

- వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్న వినయ్ కుమార్





**చేవెళ్ల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన డాక్టర్ వినయ్ కుమార్ వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని కొంపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమంలో తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కేకు కట్ చేసి సొంత ఖర్చుతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు నిత్యావసర వస్తువులను కూడా అందించారు. ఈ సందర్భంగా మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమం నిర్వహకులు ఆర్ డీ మహరాజ్ మాట్లాడుతూ.. వినయ్ కుమార్ లాంటి సహృదయుల సహకారంతో గత పది సంవత్సరాలుగా మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దాతలు ముందుకు వచ్చి ఈ బృహత్కార్యంలో ఓ చేయి వేయాలని కోరారు. అనంతరం డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరులు ఆమోస్, అనోక్, గాయిని పూజిత, కొండా మల్లేష్, పెంటయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం అధ్యక్షులుగా ప్రసాది మధు శేఖర్





**- సమాజసేవకు అహర్నిశలు కృషి చేస్తా**
**- నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు**
**- నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్**



**సంగారెడ్డి , అక్టోబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
సంగారెడ్డి జిల్లా నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం అధ్యక్షులుగా ప్రసాది మధు శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు . సంగారెడ్డి పరిధిలోని పోతిరెడ్డిపల్లి శివారులో గల శివ బ్యాంకట్ హాల్ లో జిల్లా నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం జిల్లా సమావేశం లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు పృధ్వీరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన నూతన అధ్యక్ష పదవికి ప్రసాద్ మధు శేఖరును అందరూ కలిసికగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి అందరు పెద్ద ఎత్తున పూలదండలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాజం అధ్యక్షుడు అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్ మాట్లాడుతూ గతంలో రెండు సంవత్సరాలు తాను వీరశైవలి లింగాయత్ సమాజానికి చేసిన సేవలను కనివిని ఎరుగని రీతిలో చేసినట్లు గుర్తు చేశారు. తాను రెండు సంవత్సరాల్లో సమాజానికి ఎంతో సేవ చేశానని ఇంకా చేయవలసింది చాలా ఉందని అన్నారు. వీరశైవుల్లో ధనిక వర్గం చాలా తక్కువగా ఉందని , మధ్యతరగతి చెందినవారు ఎక్కువగా ఉండడంతో వారికి సేవ చేయడం నా భాగ్యం అన్నారు. సంగారెడ్డి జిల్లా సమాజ భవనానికి కేటాయించిన స్థలం కు చుట్టు ఫినిషింగ్ వేయించి 2023 ఆగస్టులో జెండా కార్యక్రమం ఘనంగా నిర్వహించామన్నారు. అలాగే జిల్లాలో మొట్టమొదటిసారి వధూవరుల పరిచయ వేదికను అన్ని విధాల్లో సహకరించి విజయవంతం చేశామని గుర్తు చేశారు. అలాగే జిల్లాలో మొట్టమొదటిసారి మహిళా విభాగం ఏర్పాటు చేసి సుమారు 2000 మంది మహిళ సభ్యత్వంతో మహిళల కోసం సార్వజనుక బతుకమ్మ, అంతర్జాతీయ మహిళా సదస్సును నిర్వహించి మహిళలను పాల్గొనేటట్టు చేయడం జరిగిందన్నారు. అలాగే గురు పూజోత్సవం , సామూహిక రాఖీ పండుగ, కాశీపూర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు , కంది శివాలయంలో లక్ష బీర్వార్చన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, వీరశైవ లింగాయత్లకు వధూవరుల పరిచయ వేదిక ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేసి చూపించమన్నారు .ఇది సభ్యులందరికీ సహకారంతో జరిగిందని ఆయన గుర్తు చేశారు. 12వ శతాబ్దంలోని మహాత్మ బసవేశ్వరుడు మహిళా జనోదరణకు పూనుకున్నాడని, ఆయన మార్గంలో సమాజం ముందుకు వెళ్లాలని అని గుర్తు చేశారు.తను అధ్యక్ష పదవి కాలం ముగియడంతో మళ్లీ ఒకసారి తనకు అధ్యక్షుడిగా సమయం ఇస్తే చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని తెలిపిన సమాజం పెద్దలు అంగీకరించకుండా ఎన్నికలు జరపకుండా మేము చెప్పిన వారి అధ్యక్షులుగా ఉంటారని చెప్పడంతో , నాకు నచ్చక బయటకు వచ్చి నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజంను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.తాను చేసిన సేవలను గుర్తుంచుకొని తనకు మద్దతుగా వచ్చి తనుకు అన్ని విధాలుగా సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా లింగ బలిజ సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఎక్కడైనా ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం సాంప్రదాయమన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఎన్నికల ద్వారానే ఎన్నుకునేందుకు ముగ్గు చూపాలి కానీ, కమిటీలు చెప్పిన వారి పేర్లను ఎన్నుకోవడం సమంజసం కాదన్నారు. సమాజానికి సమయం ఇచ్చి సేవ చేసే వాళ్లకు, అందరిని కలుపుకొని పోయే వాళ్లకు ఎన్నుకోవాలిని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా చాలామంది వక్తలు మాట్లాడారు సమాజానికి 30 సంవత్సరాల నుండి సేవలు చేస్తున్న పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఒంటెద్దు పోకడ పోవడం సరికాదని వాళ్ళు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ద్వారా అయినా సరియిన నిర్ణయం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమాజం నాయకులు అశోక్, విద్యాసాగర్, వీరేశం, విజయ, శకుంతల, శివరాజ్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు వెల్జాల్ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**(ప్రజాజ్యోతి అక్టోబర్26/ తలకొండపల్లి)**
తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులులి43వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు వెల్జాల్ విద్యార్థుల ఎంపిక.
ఈ నెల 13 వ తేదీ న సరూర్ నగర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా ఖో ఖో అసోసియేషన్ వారు నిర్వహించిన జూనియర్ ఖో ఖో బాల బాలికల ఎంపికలలో వెల్జాల్ పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు అందులో బాలికల జట్టుకు స్పందన,భవాని ఎంపికయ్యారు. వీరు ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు 43వ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో ఖో ఛాంపియన్ షిప్ పాల్గొంటారని,పరమేష్ తెలిపారు.వీరిని పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు నసీమ,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు క్రీడాభిమానులు అభినందించారు. వారితో పాటు తదితరులు పాల్గొన్నారు .






## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన శిశు పాల్

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశు పాల్ నగరంలో కోకాపేటలోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థుల, ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలని హరీష్ రావు దిశ నిర్దేశం చేసినట్లు శిశు పాల్ తెలిపారు.

## విద్యా ఉద్యోగ రంగాలలో ఎస్సి వర్గీకరణ అమలు చేయాలి

**- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేద్దాం**
**- ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ**



**చేవెళ్ల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):**
విద్యా ఉద్యోగ రంగాలలో ఎస్సి వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకతను వివరించి వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరసనగా మన ఆవేదనను చూపాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు.వర్గీకరణ పోరులో ప్రతి మాదిగ ప్రజలు,నిరుద్యోగులు,విద్యార్థులు,యువకులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. మాదిగలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డిని రాజకీయంగా మాదిగలు తగిన బుద్ది చెప్తామ్మన్నారు. విద్య ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలన్నారు అలాగే ఈ నెల 29 న తుక్కు గూడలో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభ మాదిగ ప్రజలు నిరుద్యోగులు మాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.